జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్

మరిపెడ: జాతీయ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న గుడిపూడి నవీన్‌రావు

తొర్రూరు ఎంపీడీవో కార్యాలయంలో

నెల్లికుదురు ఎంపీడీవో కార్యాలయంలో

అవతరణ సంబురం

జిల్లావ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఊరూరా, వాడవాడలా, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల ఆఫీసుల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంచిపెట్టారు. కలెక్టరేట్ నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాంచంద్రూనాయక్ పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత

మహబూబాబాద్ రూరల్, జూన్ 2 : అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి, మహనీయులకు నివాళులర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాలు, మహిళలను అన్ని రంగాల్లో కేసీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, మహబూబ్‌పాషా, నాయిని రంజిత్‌కుమార్, లూనావత్ అశోక్‌నాయక్, తేళ్ల శ్రీనివాస్, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

మహబూబాబాద్ పట్టణంలోని తహసీల్దార్, ఎంపీడీవో, సీడీపీవో, ఆర్డీవో, ఐసీడీఎస్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంచి పెట్టారు. అంబేద్కర్ సెంటర్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, అధికారులు నివాళులర్పించారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయానికి ప్రత్యేకాధికారి అయిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగుర వేసి, వందనం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్, జడ్పీ సీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, ఎంపీడీవో రఘుపతిరెడ్డి, తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

రాష్ట్ర సాధనలో అమరల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ పతకాలను అందజేశారు.

తెలంగాణ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీ

మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

డోర్నకల్ : తెలంగాణ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం డోర్నకల్ పట్టణంలోని రైల్వేస్టేషన్ సెంటర్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డోర్నకల్ రైల్వేస్టేషన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదగా మెయిన్ రోడ్డు వరకు వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. డోర్నకల్ పట్టణ మెయిన్ రోడ్డు గులాబీ జెండాలతో నిండిపోయింది. అనంతరం రెడ్యానాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 14ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. అనాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యతిరేకంగా పని చేసిందన్నారు. పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, 16 నెలల గడిచినా ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. యాసంగి ధాన్యం వర్షాలకు తడిసి మొలకెత్తుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇంటికొస్తే ఆరు గ్యారెంటీలేమయ్యాయని నిలదీయాలన్నారు. మూడేళ్ల తర్వాత క్యాబినెట్ మంత్రిగా వస్తా.. పోలీసు తమ్ముళ్లూ జాగ్రత్త ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడాలని అన్నారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు జనార్దన్, శరత్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, హేమచంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రం స్వప్నం సాకారం

మరిపెడ : జూన్ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైన రోజని జిల్లా గ్రంథాలయ మాజీ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘం పరిధిలోని స్థానిక విశ్రాంతి భవనం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ రాంబాబు, ఉప్పుల నాగేశ్వరరావు, పానుగోతు వెంకన్న, ప్రవీణ్‌రెడ్డి, లతీఫ్, బాలాజీ, కృష్ణ, రాంపెల్లి రవి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, గణేశ్, దిగజర్ల శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ, : మరిపెడలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్పీ, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పాల్గొన్నారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో నియోజకవర్గంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ వేడుకలలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మచారి, ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో విజయ, ఎంఈవో అనితాదేవి పాల్గొన్నారు.

జిల్లాలో..

జిల్లావ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. కురవి, సీరోలు మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో విజయ, పున్నంచందర్, పోలీస్ స్టేషన్లలో గండ్రాతి సతీశ్, నగేశ్, ఏవోలు చాయారాజ్, నరసింహరావు, జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే కురవి, సీరోలు మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఇనుగుర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం చైతన్య, వివిధ ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కేసముద్రం మండల కేంద్రంలోని అమరవీరుల సూప్తం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, మార్కెట్‌లో చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ వివేక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి, మున్సిపాలిటీలో కమిషనర్ ప్రసన్నరాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మురళీధర్‌రాజ్, కేసముద్రం, ధన్నసరి సింగిల్ విండోల్లో చైర్మన్లు మర్రి రంగారావు, వెంకన్న, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో యాదగిరి జెండాలను ఆవిష్కరించారు. డోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఉదయ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమ్మానియేలు, పీహెచ్‌సీలో డాక్టర్ సద్విజ, పోలీసు స్టేషన్‌లో సీఐ రాజేశ్, అమ్మపాలెం రైతు వేదిక ఏవో మురళీమోహన్, పశు వైద్యశాలలో డాక్టర్ నాగేశ్వర్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గూడూరు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో సీఐ సూర్యప్రకాశ్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అబ్దుల్‌మాలిక్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల్లో చీదురు వెంకన్న, చిట్టె వెంకన్న, రాసమల్ల వెంకన్న జాతీయ జెండాలను ఎగురవేశారు. కొత్తగూడ మండలకేంద్రంలో తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రాజు, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వేణు, వివిధ పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు. బయ్యారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవికుమార్, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల అధ్యక్షుడు తాత గణేశ్, సీనియర్ నాయకుడు ఎనుగుల ఐలయ్య జెండాను ఆవిష్కరించారు. గార్ల మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శారద, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మంగమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రియాజ్ పాషా, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రామారావు, సీహెచ్‌సీలో శ్రీధర్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొర్రూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, తహసీల్, ఎంపీడీవో, మున్సిపాలిటీ, పీహెచ్‌సీ, పలు పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండాలను ఆవిష్కరించారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేశ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి మరియన్న, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రమేశ్‌బాబు, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రాందాస్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నెల్లికుదురు సొసైటీలో చైర్మన్ లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి జెండాలను ఎగురవేశారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వివేక్‌రాం, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పెద్దవంగర మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో స్వామి, పోలీస్టేషన్‌లో ఎస్సై క్రాంతికిరణ్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఐలయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉప్పరగూడెంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, గ్రామ పంచాయతిలో ఎంపీవో రజిని, తహసీల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో అధికారులు జెండాలను ఆవిష్కరించారు.

పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సన్మానించిన మంత్రి పొంగులేటి

కురవి: కురవి పోలీస్ స్టేషన్‌లో

ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం పాఠశాలలో..

కేసముద్రం: మున్సిపాలిటీ కార్యాలయంలో

డోర్నకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ..

గార్ల తహసీల్ కార్యాలయంలో ..

గూడూరు తహసీల్ కార్యాలయంలో..

కొత్తగూడ తహసీల్ కార్యాలయంలో..

బయ్యారంలో ..

పెద్దవంగర : ఎంపీడీవో కార్యాలయంలో..

చిన్నగూడూరు మండల పరిషత్‌లో..

డీఐజీగా పదోన్నతి పొందిన కిశోర్‌కు సన్మానం

గార్ల, జూన్ 2: అంజనాపురం గ్రామానికి చెందిన జూగల్ కిశోర్ ఒడిశా రాష్ట్రంలోని కటక్ జిల్లాలో డీఐజీగా పదోన్నతి పొందాడు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజు, వెంకన్న, సాయి కుమార్, సంపత్, మురళి, కిరణ్ పాల్గొన్నారు.

కిశోర్‌ను సన్మానిస్తున్న స్థానికులు

మిల్లులకు పోటెత్తుతున్న ధాన్యం

దంతాలపల్లి, జూన్ 2: జూన్ నెల వచ్చినా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు పూర్తి కాలేదు. ఓ పక్క అకాల వర్షాలు, మరోపక్క అధికారులు నిర్లక్ష్యం వల్ల కాంటాలు కాక రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో అక్కడక్కడా కాంటాలు పూర్తయిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలిస్తున్నారు. మండలంలోని రామానుజపురం గ్రామం వద్ద ఉన్న మిల్లుకు ధాన్యం బస్తాలతో లారీలు పెద్దసంఖ్యలో చేరుకున్నాయి. జాతరను తలపించేలా రోడ్డుపై బారుతీరాయి.

ఇరు పార్టీ నాయకుల తోపులాట

బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు

డోర్నకల్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో గాంధీ సెంటర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. డోర్నకల్ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుంచి భారీ ర్యాలీగా రైల్వేస్టేషన్‌వైపు వస్తుండగా, కొందరు కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటలు జరిగాయి. రెండు పార్టీల నాయకులకు పోలీసులు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కాగా, ఇదే ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అనుచరులు పోలీసుల విధులకు ఆటంకం, మాట వినకుండా ర్యాలీ నిర్వహించి లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించినందుకు గాను బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజేశ్ తెలిపారు.

బహుమతి అందుకున్న సాయి కిరణ్

మహబూబాబాద్ రూరల్ : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలో కవితా పోటీలు నిర్వహించారు. మానుకోట పట్టణానికి చెందిన కానుకుర్తి సాయికిరణ్ 'ఓ నా తెలంగాణ' అనే కవితాగానం చేసి ప్రతిభ కనబరిచారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కవిత సాయికిరణ్‌కు బహుమతి ప్రదానం చేశారు.

ఎమ్మెల్సీ కవిత చేతులమీదుగా మెమెంటో అందుకుంటున్న సాయి కిరణ్

ఎవరికి వారే..

- చిన్న బుచ్చుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్
- అవార్డుల పంపిణీలో అదే పరిస్థితి
- మా ఎమ్మెల్యే పేరు చెప్పరా అంటూ అధికారులను ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకుడు

మహబూబాబాద్, జూన్ 2 (నమస్తే కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది పరిస్థితి. గత కొద్ది రోజులుగా ఈ సంస్కృతి కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మరోమారు బయటపడింది. మహబూబాబాద్‌లోని ముత్యాలమ్మ గుడి సమీపంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్‌తో పాటు జిల్లా అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు వచ్చి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి రామచంద్రునాయక్ బయల్దేరి కొద్ది దూరం వెళ్లగానే ఎదురుగా ఎమ్మెల్యే మురళీ నాయక్ కలువగా ఆయనతో కలిసి వెనక్కి వచ్చి నివాళులర్పించాడు. అనంతరం అక్కడ నుంచి ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కలెక్టరేట్‌కు వెళ్లిపోయాడు. తను రాకముందుకే నివాళులర్పించి వెళ్లిపోతుండడం గమనించిన ఎమ్మెల్యే మురళీనాయక్ చిన్న బుచ్చుకున్నాడు. అనంతరం కలెక్టరేట్లో రాంచంద్రునాయక్ ఉత్తమ ఉద్యోగులకు, నృత్యాలు చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు అవార్డులు పంపిణీ చేస్తున్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ పక్కనే ఉన్న కనీసం ఒకరిద్దరికీ అయినా ఆయన చేతుల మీదుగా అవార్డు ఇప్పించకపోవడంతో మరింత చిన్నబోయాడు. కలెక్టరేట్లో జరిగిన వేడుకల సందర్భంగా వ్యాఖ్యాతగా వ్యవహరించిన వ్యక్తి ఎమ్మెల్యే మురళీ నాయక్ వేదిక పైకి రావాలని చదవకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శంఖం రామరాజు అధికారులను ప్రశ్నించాడు. కనీసం మా ఎమ్మెల్యే పేరు అయినా చదవారా అంటూ నిలదీశాడు. దీంతో అధికారులు వ్యాఖ్యాత కొత్త అని తప్పించుకున్నారు. చేసేదేమీ లేక ఎమ్మెల్యే మురళీ నాయక్ అక్కడ నుంచి వెళ్లిపోయాడు.

ప్లైవుడ్ షాప్‌లో షార్ట్‌సర్క్యూట్

మహబూబాబాద్ రూరల్, జూన్ 2 : పట్టణంలోని ఓ ప్లైవుడ్ షాపులో ఆదివారం అర్ధరాత్రి షార్ట సర్క్యూట్ జరిగింది. స్థానికులు, బాధితుడు రామాచారి కథనం ప్రకారం.. పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో దివ్యహర్ష అనే ప్లైవుడ్ దుకాణం నుంచి పొగలు వస్తుండడంతో స్థానికులు గమనించి, ఫైరింజిన్‌కు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపే షాపులోని సగం వస్తువులు కాలిపోయాయి. వెంటనే ఫైరింజిన్ ఆన్ చేసి మంటలను ఆర్పివేశారు. దర్వాజా ఫ్రేమ్‌లు, వివిధ రకాల వస్తువులు దగ్ధం కాగా, సుమారు రూ.15లక్షల నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పది ప్రతిభావంతులకు సన్మానం

కురవి, జూన్ 2 : సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సీరోలు ఎంఈవో ఇస్లావత్ లచ్చిరాంనాయక్ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా రెండోసారి పాఠశాల వందశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

డోర్నకల్ : రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన డోర్నకల్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం జరిగింది. డోర్నకల్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు కిందపడి వృద్ధుడు మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

డోర్నకల్, జూన్ 2 : నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఇమ్మానియేలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న బూర్గుపాడు, దుబ్బతండా, గుర్రాలకుంటతండా, 4న రావిగూడెం, మల్లాయకుంటతండా, కన్నెగుండ్ల, తోడేళ్లగూడెం, 5న ముల్కలపల్లి, వెన్నారం, రాముతండా, 6న పెరుమాండ్లసంకీస, బొడ్రాయితండా, జోగ్యతండా, ఉయ్యాలవాడ, చాప్లతండా, 9న డోర్నకల్, గొల్లచర్ల, కస్నాతండా, హూన్యాతండా, పాతదుబ్బ తండా, కొత్తదుబ్బతండా, లింబ్యాతండా, 10న చిల్కోడు, ఫకీరతండా, తెల్లబండతండా, అమ్మపాలెం, బంజర గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర, జూన్ 2 : గ్రామాల్లో నేటి నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీ మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3న పోచారం, 4న బొమ్మకల్లు, 5న కొరిపెల్లి, 6న వడ్డేకొత్తపల్లి, 9న చిట్యాల, 10న గంట్లకుంట, 11న పోచంపల్లి, 12న అవుతాపురం, 13న చిన్నవంగర, 16న పెద్దవంగర గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మహబూబ్‌అలీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.3న విస్సంపల్లి, 4న ఉగ్గంపల్లి, 5న జయ్యారం, 6న గుండం రాజుపల్లి, 9న చిన్నగూడూరులో సదస్సులు ఉంటాయన్నారు.

సర్దుబాటును మానుకోవాలి

కొత్తగూడ, జూన్ 2 : పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ప్రభుత్వం మానుకోవాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల బాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల సంఖ్య కుదింపునకు ఉత్తర్వులు ఇవ్వడమేంటన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు పొట్టయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, బాధ్యులు పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలి

గార్ల, జూన్ 2: గార్ల పెద్ద చెరువు శిఖంలో కబ్జాకు గురైన భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...పెద్ద చెరువు శిఖం భూమికి ట్రెంచ్ ఏర్పాటు చేయాలన్నారు. కబ్జాకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లెల నాగమణి, ఈశ్వర్ లింగం, వెంకటేశ్వర్లు, గోవింద్, ఎల్లయ్య పాల్గొన్నారు.

రిమాండ్‌కు ఆరుగురు..

తొర్రూరు : జీలుగు విత్తనాలను అక్రమంగా తరలిస్తున్న ప్రధాన నిందితుడితోపాటు ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం తెల్లవారుజామున ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు, పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని సోమవారం పట్టుకున్నారు. చలువాది ఉపేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్, డ్రైవర్లు వీరన్న, సురేశ్, జీలుగు విత్తనాల కొనుగోలుదారుడు నరసరావుపేటకు చెందిన శేషాద్రిని అరెస్ట్ చేశారు. వీరిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి ఆదేశాలకు మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

జీలుగు విత్తనాల ధరలను తగ్గించాలి

నెల్లికుదురు : జీలుగు విత్తనాల ధరను తక్షణమే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్, తోట యాకన్న, బాలాజీ, రవీందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య..

తొర్రూరు, జూన్ 2 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదని తొర్రూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు అన్నపూర్ణ, నర్సయ్య, రాజేశ్, నాగరాజు, కమల్‌దీప్ పాల్గొన్నారు.

సత్వరమే సేవలు అమల్లోకి..

మహబూబాబాద్ రూరల్, జూన్ 2 : నూతనంగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ విధానం తీసుకొచ్చిందని, దీని